## తల్లి.. ఇద్దరు పిల్లలు అదృశ్యం



ఎల్బీనగర్ , మే 26 : ఇంట్లో సమాచారం ఇవ్వకుండా ఇద్దరు పిల్లలతో సహ తల్లి అదృశ్యమైన ఘటన సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటేశ్వర కాలనీకి చెందిన కామ శ్రీకాంత్ భార్య సరిత. కుమారులు మృదుల్, తరుణ్‌తో ఆమె 22న సాయంత్రం నాలుగు గంటలకు ఇంట్లో సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లింది. తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పరిసర కాలనీలు, బంధువుల నివాసాల వద్ద వెతికారు. అయినా ఎలాంటి సమాచారం లభించ లేదు. దీంతో భర్త పోలీసులకు సమాచారం అందించారు. సరిత మానసికంగా ఫిట్‌గా లేదని వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712662341, 8712662355కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

# ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి

ఆర్కేపురం, మే 26 : ప్రజల సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ పోచమ్మ బాగ్ (నార్త్) కాలనీ వాసులు నిర్వహించిన ఆత్మీయ సమేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాగాని తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మహేశ్వరం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా.. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసేందుకు పాటుపడుతానన్నారు. పోచమ్మబాగ్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి పనులు చేస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్‌వింగ్ మాజీ అధ్యక్షులు లోకసాని కొండల్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్ కుమార్, ఇంటూరి అంకిరెడ్డి, సుశీలారెడ్డి, కేశవరెడ్డి, ఇస్మాయిల్, గౌని శ్రీనివాస్, రాజేశ్ గౌడ్, రిషి, గోవర్ధన్‌రెడ్డి, ప్రత్యూష్, పి.రాజు, జహీర్, సాధిక్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.



పోచమ్మబాగ్ కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మృతురాలి తల్లిదండ్రులను ఓదారుస్తున్న సబితా ఇంద్రారెడ్డి

## మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటా..

కందుకూరు, మే 26 : మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సార్లరావులపల్లికి చెందిన బుజ్జి, సేవ్యాల కూతురు అంజలి (19) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. వారందరూ బీఆర్ఎస్‌కు చెందిన వారు కావడంతో పాటు అంజలి మొదటి ఓటును తనకు వేసినట్లు తెలిపారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం మృతురాలి తల్లిదండ్రులను ఓదార్చి, రూ.25 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజితప్రవీణ్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, పార్టీ మండలాధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి. మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, శ్రీనునాయక్, రవినాయక్, శ్రీరాంనాయక్, రాజేశ్‌నాయక్, శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 26 : వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మరమ్మతుల నిమిత్తం సోమవారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ సంతోష్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 11 కేవీ ఈద్గా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 : 30 నుంచి 2 గంటల వరకు, 11 కేవీ దోభీఘాట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 : 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కేవీ మలక్‌పేట పీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11: 30 గంటల వరకు, 11కేవీ శంకర్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 : 30 గంటల నుంచి ఒంటి గంట వరకు ,11 కేవీ హౌసింగ్ బోర్డు కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3: 30 గంటల వరకు, 11 కేవీ మలక్‌పేట పల్టన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 : 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్కేపురం : భగత్‌సింగ్‌నగర్, జైపూరి కాలనీ, ఇంద్రానగర్, మన్సూరాబా ద్, హైకోర్టు కాలనీ, సరూర్‌నగర్ స్టేడియం, హనుమాన్‌నగర్, శ్రీనివాస కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం దిగువ తెలిపిన ప్రాం తాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.రామకృష్ణ తెలిపారు. భగత్‌సింగ్‌నగర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు భగత్‌సింగ్‌నగర్, ఇంద్రా హిల్స్, శంకర్‌నగర్, వెంకటేశ్వర కాలనీ రోడ్డు నం. 3,5,7,10,12,14,16, 18 పరిసర ప్రాం తాలు. జైపూరి పరిధిలో ఆనంద్‌నగర్ కాలనీ రోడ్డు నం..1,2,3, శ్రవణ్ శ్రీ ఎన్‌క్లేవ్ కాలనీ, ఖుషినగర్, బండ్లగూడ, జైపూరి కాలనీ, రాజ్యలక్ష్మి కాలనీ, లక్ష్మీనర్సింహా స్వామి కాలనీ, బ్లైండ్ కాలనీ, ఆజయ్‌నగర్ పరిసర ప్రాంతాలు. ఇంద్రానగర్ పరిధిలో అనితనగర్, సాయినాథ్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ, వివేకానందనగర్, పద్మావతి కాలనీ పరిసర ప్రాంతాలు. హై కోర్టు కాలనీ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హుడాసాయి నగర్ రోడ్డు నం.1 టూ 8, సుష్మసాయినగర్, ఆటోసాయినగర్, హుడాసాయినగర్ రోడ్డు నం. 9 టూ 14 పార్ట్, కమలనగర్, ద్వారకామయి నగర్ రోడ్డు నం.1,2 పరిసర ప్రాంతాలు. సరూర్‌నగర్ స్టేడియం పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్‌బీహెచ్ వెంచర్ – 1, ప్రగతినగర్, ఎల్బీనగర్ టెంపుల్ కాంప్లెక్స్, డీ మార్ట్ లైన్, దానాపురం పరిసర ప్రాంతాలు, హనుమాన్‌నగర్ పరిధిలో సాయిరామ్‌నగర్ కాలనీ, అనంతుల కాలనీ, చాణిక్యపురి కాలనీ, సాయినగర్ పరిసర ప్రాంతాలు. శ్రీనివాస కాలనీ పరిదిలో రాక్‌హిల్స్, రాక్‌టౌన్ రోడ్డు నం.3,4, ఇంద్రప్రస్తకాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

## మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలి



డయాబెటిస్ ఎక్స్‌పో –2024 ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ, తదితరులు

కొండాపూర్, మే 26: మధుమేహంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి దరిచేరకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వచ్చాక పాటించాల్సిన నియమాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. ఆదివారం డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డయాబెటీస్ ఎక్స్‌పో–2024కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధుమేహం వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తుందని, దేశంతోపాటు హైదరాబాద్ నగరంలో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. యువత, చిన్న పిల్లలు సైతం మధుమేహం వ్యాధికి గురవుతున్నారని, మారుతున్న జీవన విధానాలు, ఆహారపు అలవాట్లు ప్రధాన కారణంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ చైర్మన్ డాక్టర్ కే సతీశ్‌రెడ్డి, ప్రొఫెసర్ బీకే సహాయ్, డాక్టర్ వీ మోహన్, డాక్టర్ ఆర్ఎం అంజన తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల సమస్యలు పరిష్కరించాలి



పరిశ్రమల సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. నియోజకవర్గంలోని పరిశ్రమల్లోని సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలని కోరుతూ ఆదివారం ఆయన.. తెలంగాణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డిని కలిశారు. ఈమేరకు సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలని కోరారు. పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన తోడ్పాటు అం దిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎండీ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్ పాల్గొన్నారు.

- ఉప్పల్


## శ్రీరామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి కృషి



ఆలయ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్


ఎల్బీనగర్ , మే 26 : శ్రీరామలింగేశ్వర కాలనీలోని శ్రీరామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి కృషిచేస్తానని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆలయ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలోకార్పొరేటర్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసికట్టుగా ఆలయాభివృద్ధికి పాటుపడాలని కోరారు. శ్రీరామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలకవర్గం చైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి, వైస్‌చైర్‌పర్సన్‌గా లావణ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ. వాణి, పాలకవర్గం ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్, శ్రీనివాస్‌రావు, కుమార్, అశోక్‌చారి, నాయకులు మంచి రాజేశ్ పాల్గొన్నారు.

## యువకులు అన్నిరంగాల్లో రాణించాలి



నేదునూరులో విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న రామకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

కందుకూరు, మే 26 : యువకులు అన్నిరంగాల్లో రాణించాలని నేదునూరు మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి , మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ పోటీల్లో విజేతగా సన్‌రైజ్ టీం నిలువడంతో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి టీం క్యాప్టెన్ ఎండీ అలిబేగ్‌కు రూ.20 వేల నగదు, అవార్డు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో మండల కో – ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, వెంకటేశ్, రాకేశ్ గౌడ్, రాములు గౌడ్, నిజాముద్దిన్, సద్దాం, సల్మాణ్, రాజవర్ధన్‌రెడ్డి, నాగరాజు, ప్రశాంత్, రాజేష్, శివ, చంటి, అవైస్, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధితులకు ఆర్థిక సహాయం

కందుకూరు, మే 26 : ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆకుల మైలారం గ్రామానికి చెందిన అల్లం వీరేశం అనారోగ్యానికి గురికావడంతో మున్నురు కాపు కావడంతో కుల సంఘానికి చెందిన 30 మంది శనివారం ఆయనకు రూ.1,65,000 అందజేశారు.

# ఈదురుగాలి.. వాన బీభత్సం



వనస్థలిపురం : సాహెబ్‌నగర్ జాతర వద్ద కూలిన హోర్డింగులు



సాహెబ్‌నగర్ త్రినేత్రాంజనేయ స్వామి జాతర వద్ద జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, మే 26 : అరగంట వచ్చిన గాలివాన శనివారం మధ్యాహ్నం బీభత్సం సృష్టించింది. వనస్థలిపురం, బీఎన్ రెడ్డినగర్, హస్తినాపురం ప్రాంతాల్లో పదుల సంఖ్యలో చెట్లు నేలకూలాయి. కొమ్మలు రహదారులపై పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సాగర్ కాంప్లెక్స్ కాలనీలో పది చెట్టు కొమ్మలు విరిగి రహదారిపై పడ్డాయి. ఓ ఇంటిపై ఉన్న సెల్ టవర్ కూలిపోయింది. సచివాలయ నగర్ ప్రధాన రహదారిపై వేపచెట్టు కొమ్మ విరిగి పడిపోయింది. రాత్రి వరకూ తొలగించకపోవడంతో వాహనదారులు ప్రత్యామ్నయ మార్గం వెతుక్కున్నారు. మెడికల్ హెల్త్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, వనస్థలిపురంలలో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో రాత్రి వరకు విద్యుత్ పునరుద్ధరణ జరుగలేదు.

### అంధకారంలో జాతర..

ఆదివారం కావడంతో సాహెబ్‌నగర్ జాతరకు ప్రజలు అధికంగా తరలివచ్చే అవకాశం ఉన్నది. దీంతో దేవస్థాన కమిటీ, జాతర సందర్భంగా వెలిసిన దుకాణాలు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఆశలు పెట్టుకున్నారు. గాలి దుమారం వారి ఆశలను అడియాసలు చేసింది. అక్కడ ఏర్పాటు చేసిన దుకాణాలు, ఎగ్జిబిషన్ యంత్రాలు నేలకూలాయి. దీంతో తమ ఉపాధి పోవడంతోపాటు, నష్టం ఏర్పడిందని నిర్వాహకులు వాపోయారు. విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం కావడంతో అక్కడ అంతా చీకటి అలుముకున్నది.

### పత్తా లేని సిబ్బంది ..

గంటలు గడిచినా పునరుద్ధరించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులపై కూలిన చెట్లను తొలగించలేదు. రాకపోకలకు అంతరాయం కలుగడంతో కాలనీల్లో అంతర్గత రహదారుల గుండా వాహనదారులు వెళ్లాల్సి వచ్చింది. గతంలో మాన్‌సూన్ బృందాలు చిన్న వర్షం వచ్చినా అందుబాటులో ఉండేవి.

### పలు ప్రాంతాల్లో కూలిన విద్యుత్ స్తంభాలు, చెట్లు

మన్సూరాబాద్, మే 26 : అరగంట పాటు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో పడిన వర్షం ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. గాలి దుమారంతో కూడిన వర్షానికి మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఇందిరానగర్ కాలనీలో విద్యుత్ స్తంభం కూలిపోగా.. చెట్లు విరిగి రహదారిపై పడిపోయాయి. సహారా స్టేట్స్ నుంచి సుష్మ చౌరస్తాకు వెళ్లే మార్గంలోని ఎంఈ రెడ్డి గార్డెన్ సమీపంలో రావి చెట్టు కూలిపోయింది.

సహారా స్టేట్స్‌కాలనీలో మూడు చెట్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఓ కారు స్వలంగా దెబ్బతిన్నది. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం 3:30 నుంచి రాత్రి 7:30 గంటల వరకు విద్యుత్ లేక పోవడంతో తీవ్రమైన ఉక్కపోత కారణంగా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. విద్యుత్ సిబ్బంది శ్రమించి పునరుద్ధరణ చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిన ప్రాంతాలకు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి చేరుకుని సంబంధిత శాఖల అధికారులను సమన్వయంగా చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టారు.



మన్సూరాబాద్ : ఇందిరానగర్‌కాలనీలో నేలకొరిగిన చెట్టు



సహారా స్టేట్స్‌కాలనీలో చెట్టు పడటంతో స్వల్పంగా దెబ్బతిన్న కారు

## 28 నుంచి ఉచిత యోగా సాధన శిబిరం

మల్కాజిగిరి, మే 26 : ఉచిత యోగా సాధన శిబిరం నిర్వహిస్తున్నట్లు భారతీయ యోగా సంస్థాన్‌వారు ఆదివారం తెలిపారు. 28 నుంచి జూన్ 1వరకు ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు యోగా సాధన ఉంటుందని తెలిపారు. శిబిరాన్ని మౌలాలిలోని దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది శిక్షణా కేంద్రం(జెడ్ఆర్‌టీఐ) లాన్స్ నందు నిర్వహించనున్నట్లు, సోమవారం సాయంత్రం వరకు తమ పేర్లను 9246558399లో నమోదు చేసుకోవాలని కోరారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వీఆర్4యూ ఆధ్వర్యంలో మణికొండ స్వర్ణ దేవాలయం సమీపంలో మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. గ్రూప్ ప్రెసిడెంట్ బాపూజీ, సెక్రటరీ డి.ఎస్.ఆర్.దాస్‌లతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యులు ప్రదీప్‌రావు, సాంబశివరావు, రామసుబ్బయ్య ప్రభావతి, మంజు అగర్వాల్, లక్ష్మణ్, కాంతారావు, నాయుడు, ఆరిఫ్ పాల్గొన్నారు.

- మణికొండ

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి, మే 26: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్, లాలాషా బస్తీ, తుర్కపల్లిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానికులు ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్ల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి ..నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమంలో అతిక్ పాషా, జావేద్, అఫ్జల్, సికిందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాది క్, ఆజాం, కాజాపాషా, మంద శోభన్‌బాబు, దేవా, ఈశ్వర్, వినోద్, కిట్టు పాల్గొన్నారు.